ఈమె పేరు చిలుకూరు రమణమ్మ. కమ్మ సామాజిక వర్గం. దొర్నిపాడు మండలం అమ్మిరెడ్డి నగరం. ఈబీసీ నేస్తం పథకం కింద వరుసగా రెండుసార్లు రూ.15 వేల చొప్పున అందింది. ఈ మొత్తనికి తోడు స్త్రీనిధి, సున్నావడ్డీ, బ్యాంకు లింకేజీల రూపంలో మరో రూ.50 వేల దాకా ఆర్థిక సాయం అందడంతో ఇంటి వద్దే బంకు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తోంది. మూడో విడత కూడా రూ.15 వేలు వస్తుందని, ఈ సాయం తన వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు ఉపయోగపడుతుందని ఆమె చెబుతోంది.



ఈమె ఆళ్లగడ్డ మండలం కోటకందుకూరు గ్రామానికి చెందిన ప్రభావతి. నిరుపేదలు వైశ్య కులస్తురాలు. 'ఈబీసీ నేస్తం పథకం ద్వారా రూ.15 వేలు వస్తుందని, వలంటీర్ వచ్చి ఆధార్ కార్డు ఇవ్వమని అడిగితే మొదట నమ్మలేదు. నగదు అకౌంట్‌లో జమ అయిందని మెసేజ్ రావడంతో సంతోషమేసింది. రూ.15 వేల చొప్పున రెండు సార్లు సాయం తీసుకున్నా. ఇప్పుడు మూడోసారి కూడా వచ్చింద'ని వలంటీర్ చెప్పాడు. ఈ డబ్బుతో జీవనోపాధి మెరుగుపరుచుకుంటా' అని ధీమాగా చెబుతోంది.



పేద అగ్రవర్ణాలకు 'నేస్తం'

- వరుసగా మూడో ఏడాది 'ఈబీసీ నేస్తం'
- అగ్రవర్ణాల్లోని పేద మహిళలకు ఆర్థిక సాయం
- మేనిఫెస్టోలో చెప్పకపోయినా పథకం అమలు
- ఏటా లబ్ధిదారులకు రూ.15 వేలు అందజేత
- నేడు బనగానపల్లెలో మూడో విడత బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ చేయనున్న సీఎం
- ఈ విడతలో 15,164 మంది ఖాతాల్లో రూ 22.74 కోట్లు జమ

కులం చూడం.. మతం చూడం.. ప్రాంతం చూడం. అర్హత ఉన్న పేదవాడికి ప్రభుత్వం తరపున సాయమందించేడమే తమ లక్ష్యంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందజేస్తున్నారు. ఎన్నికల్లో హామీ ఇవ్వక పోయినా.. మేనిఫెస్టోలో పెట్టకపోయినా పేదవాడు ఎక్కడున్నా పేదవాడే అని, వారికి కూడా ఆర్థిక చేయూత నిచ్చేలా అగ్రవర్ణ సామాజిక వర్గాల్లోని పేద మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఈబీసీ నేస్తం పథకాన్ని తీసుకొచ్చారు. 45 ఏళ్లు పైబడిన కమ్మ, రెడ్డి, వైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ తదితర అగ్ర కులాల మహిళలకు ఏటా రూ.15 వేలు అందిస్తున్నారు. ఇప్పటి వరకు రెండు విడతలుగా నగదు జమచేయగా, మూడో దఫా గురువారం బనగానపల్లెలో బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నారు. – ఆళ్లగడ్డ/నంద్యాల (అర్బన్)

నియోజకవర్గాల వారీగా మూడో విడత నిధుల మంజూరు ఇలా..

నియోజకవర్గం	లబ్ధిదారులు	జమ అవనున్న మొత్తం
ఆళ్లగడ్డ	3082	రూ.4,62,30,000
బనగానపల్లె	3451	రూ.5,17,65,000
డోన్	1933	రూ.2,89,95,000
నందికొట్కూర్	1567	రూ.2,35,05,000
నంద్యాల	2650	రూ.3,97,50,000
పాణ్యం	644	రూ.96,60,000
శ్రీశైలం	1837	రూ.2,75,55,000
మొత్తం	15164	రూ.22,74,60,000

ఓసీ కులాల్లోని పేద మహిళలకు ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈబీసీ నేస్తం పథకం ప్రవేశ పెట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకే పథకాలు వస్తాయనుకున్న అగ్రవర్ణ పేదలు తమ కోసం కూడా పథకాలు ప్రవేశపెట్టడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. 45 ఏళ్లు పైబడిన కమ్మ, రెడ్డి, వైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ తదితర అగ్ర కులాల్లోని పేద మహిళలను పథకానికి ఎంపిక చేశారు.

సాయం సద్వినియోగం

ఈ పథకం ద్వారా అందిన డబ్బును ఉపయోగించుకోవడంలో అగ్ర వర్ణ పేద మహిళలకు పూర్తి స్వేచ్ఛనిస్తూనే వారి జీవనోపాధి మార్గాలను మెరుగుపరుచుకునేందుకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోంది. గేదెలు, ఆవులు, పొట్టేళ్ల పెంపకంతో పాటు కిరాణా షాపులు, చీరల, రెడీమేడ్ దుస్తుల వ్యాపారం తదితర జీవనోపాధి మార్గాలను ఏర్పాటు చేసుకునేందుకు బ్యాంకుల ద్వారా రుణం పొందేలా తోడ్పాటును అందజేస్తున్నారు.

నంద్యాల జిల్లాలో మూడేళ్లలో 'వైఎస్సార్ ఈబీసీ నేస్తం' లబ్ధి వివరాలు

సంవత్సరం	లబ్ధిదారులు	రూ.కోట్లలో
2021-22	14240	21.359
2022-23	15090	22.635
2023-24	15164	22.746

మూడు విడతల్లో రూ.67.60 కోట్లు రుణం అందించాం.

వైఎస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా జిల్లాలోని 44,292 పేద మహిళలకు మూడు విడతలుగా రూ.67.60 కోట్లు నగద వారి ఖాతాల్లో జమ అవుతుంది. ఈ పథకం కింద అర్హులైన మహిళలకు ఏడాదికి రూ.15వేలు చొప్పున రెండేళ్ల పాటు రూ.30వేలు వారి ఖాతాల్లో జమ చేశాం. మూడో విడతను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గురువారం బటన్ నొక్కి మహిళల ఖాతాల్లో నగదును జమ చేయనున్నారు. మొత్తం రూ.45వేలు వారి ఖాతాల్లో జమైనట్లే.

–వెంకటలక్ష్మి, జిల్లా బీసీ వెల్ఫేర్ ఈడీ, నంద్యాల

నేటి నుంచి మంత్రి బుగ్గన పర్యటన



డోన్ టౌన్ : మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి గురువారం నుంచి రెండు రోజుల పాటు డోన్ నియోజకవర్గంలోని బేతంచెర్ల, డోన్ మండలంలో పర్యటిస్తారని వైఎస్సార్‌సీపీ కార్యాలయం బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఉదయం 9గంటలకు ఓర్వకల్లు విమానాశ్రయం నుంచి మంత్రి నేరుగా బేతంచెర్ల పట్టణం చేరుకుంటారు. మధ్యాహ్నం 2.45 గంటలకు బనగానపల్లె పట్టణంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొనే సభలో మంత్రి పాల్గొంటారు. సాయంత్రం 6.45కు బేతంచెర్ల పట్టణంలో నిర్మించిన వాల్మీకి భవనాన్ని మంత్రి ప్రారంభిస్తారు. అదేవిధంగా 15వ తేదీ ఉదయం 9గంటల నుంచి డోన్ పట్టణంలో సబ్ రిజిస్ట్రర్ ఆఫీస్, టెన్నిస్ కోర్టు, యోగా సెంటర్, క్రికెట్ నెట్ ప్రారంభోత్సవ కార్యాక్రమాల్లో మంత్రి పాల్గొంటారు.

సీఎం పర్యటనను జయప్రదం చేద్దాం

కోవెలకుంట్ల: బనగానపల్లె పట్టణంలో గురువారం నిర్వహించ తలపెట్టిన సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటనను జయప్రదం చేయాలని గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ సూర్యనారాయణరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో గ్రామ సచివాలయ కన్వీనర్లు, వార్డు మెంబర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడారు. అన్ని గ్రామాల నుంచి మహిళలు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున బయలుదేరి ఉదయం 9 గంటలకంతా బనగానపల్లె చేరుకోవాలన్నారు. అక్కడ క్రీడామైదానంలో నిర్వహించే బహిరంగ సమావేశంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈబీసీ నేస్తం పథకానికి సంబంధించి ఆర్థికసాయాన్ని బటన్‌నొక్కి నేరుగా అక్కా చెల్లెమ్మల ఖాతాల్లో జమ చేస్తారని వెల్లడించారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయ కన్వీనర్లు చిక్కేపల్లి ప్రసాదరెడ్డి, గడ్డం వరప్రసాదరెడ్డి, వార్డుమెంబర్లు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పేదల సంక్షేమానికి సీఎం పెద్ద పీట



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎంపీపీ, నగర పంచాయతీ చైర్మన్

బేతంచెర్ల: పేద ప్రజల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద పీట వేశారని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి అన్నారు. పట్టణానికి చెందిన గంధపీటి తిరుమలమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. ఆర్థిక పరిస్థితి దృష్ట్యా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సిఫారస్‌తో సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన రూ.2.50 లక్షల చెక్కును ఎంపీపీ, నగర పంచాయతీ చైర్మన్ బాధితురాలికి బుధవారం అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ ఖాజా హుసేన్, నాయకులు సురేంద్రనాథ్‌రెడ్డి, గూని నాగరాజు, శేఖర్ రెడ్డి, సలీం, వలీబాషా, తిమోతి, ఎద్దులన్న తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి భవనం ముస్తాబు

- నేడు ప్రారంభించనున్న మంత్రి బుగ్గన



రూ. 2 కోట్లతో నిర్మించిన వాల్మీకి భవనం

బేతంచెర్ల: మండల పరిధిలోని హెచ్ కొట్టాల గ్రామ సమీపాన 1.50 ఎకరాలలో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చొరవతో మంజూరైన రూ. 2 కోట్ల ప్రభుత్వ నిధులతో నిర్మించిన వాల్మీకి భవనం (కల్యాణ మండపం) నిర్మాణం పూర్తయ్యింది. ఈ మేరకు గురువారం సాయంత్రం మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వాల్మీకి భవనాన్ని ప్రారంభిస్తారని వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీ కృష్ణ, వాల్మీకి సంఘం నాయకులు తెలిపారు. వాల్మీకి సోదరులు పెద్ద ఎత్తున హాజరై మంత్రి బుగ్గన పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మొల్లమాంబ జయంతి



మొల్లమాంబ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న నాయకులు

బనగానపల్లె రూరల్ : బనగానపల్లె పట్టణంలో కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు నియోజకవర్గ కుమ్మరిశాలివాహన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగింది. మొల్లమాంబ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అలాగే కేక్‌కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. మొల్లమాంబ సేవలను ఈ సందర్భంగా శాలివాహన సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు సురేష్ గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు బాబాయ్య, శివరామ్, నాగరాజు, మహేష్, శివయ్య, రామసుబ్బయ్య, బిజ్జన్న, లక్ష్మీదేవి, లక్ష్మీ, మణి తదితరులు పాల్గొన్నారు.

చౌడేశ్వరిదేవి నిత్యాన్నదాన సంస్థకు విరాళం



రూ.50వేలు అందజేస్తున్న దాతలు

బనగానపల్లె రూరల్ : మండలంలోని నందవరం చౌడేశ్వరిదేవి అమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన సంస్థకు బనగానపల్లెకు చెందిన రామసుబ్బారెడ్డి మనువరాలు ధాత్రి రూ.50వేల విరాళంగా అందజేశారు. రామసుబ్బారెడ్డి తల్లిదండ్రులు దివంగత కంపమల్ల పెద్ద సుబ్బారెడ్డి, వెంకటసుబ్బమ్మ జ్ఞాపకార్థం మునిమనువరాలు, కుటుంబ సభ్యులు అందజేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కామేశ్వరమ్మ తెలిపారు. దాత కుటుంబ సభ్యులను అభినందించి అమ్మవారి ప్రసాదం అందజేసినట్లు ఏసీ తెలిపారు.

వైఎస్సార్ బీమా సాయం అందజేత



బాధితురాలికి నగదు అందజేస్తున్న బ్రహ్మనందరెడ్డి

బనగానపల్లె రూరల్ : మండలంలోని యాగంటిపల్లె గ్రామానికి చెందిన దస్తగిరి(45)అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు బుధవారం బాధితుడి కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా తక్షణ సహాయం కింద రూ.10వేలను మృతుడి భార్య వన్నూరుబీకి మండల వైఎస్సార్ సీపీ నాయకులు, గ్రామ వ్యవసాయసలహా మండలి చైర్మన్ బండి బ్రహ్మనంద రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శివప్రసాద్‌రెడ్డి, కళాధర్‌రెడ్డి, శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బుగ్గన అర్జున్ రెడ్డి విస్తృత ప్రచారం



ప్యాపిలి: వృద్ధురాలితో మాట్లాడుతున్న అర్జున్‌రెడ్డి



డోన్: సంత మార్కెట్ వీధి ప్రజలతో ముచ్చటిస్తున్న అర్జున్‌రెడ్డి

ప్యాపిలి: మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి రెండు రోజులుగా మండలంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. బుధవారం ఆయన నేసేపేట, బీసీ కాలనీ, హుసేనాపురం వీధి తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి, ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వర్ రెడ్డి తదితరులతో కలసి ఆయన ప్రభుత్వ పథకాలపై ప్రజలు అవగాహన కల్పించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులపై ప్రజలకు వివరించారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలని ఈ సందర్భంగా బుగ్గన అర్జున్‌రెడ్డి ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కమతం భాస్కర్ రెడ్డి, రాజా మురళీకృష్ణ, శ్రీనివాసరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సోమశేఖర్, పర్వతం శ్రీనివాసరెడ్డి, పర్వతం మధు, బోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బషీర్, జాకీర్, రామ్మూర్తి, అంజి, జయరామయ్య, పాండు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయం ఖాయం

డోన్: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయం ఖాయమని, భారీ మెజార్టీతో ప్రజలు గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని మంత్రి బుగ్గన తనయుడు బుగ్గన అర్జున్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక సంతమార్కెట్ వీధిలో బుధవారం ఎన్నికల ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వస్త్ర దుకాణాలు, కూరగాయల మార్కెట్‌లో ఆయన కలియతిరిగి డోన్ నియోజకవర్గంలో మంత్రి చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో చేపట్టిన సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలే వైఎస్సార్‌సీపీని గెలిపిస్తాయని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు పోస్టుపసాద్, నాయకులు దినేష్‌గౌడ్, మిట్టా రవికుమార్, సతీష్, ఆర్‌ఈ రాజవర్ధన్, మేడా రఘు, పెయింటర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ విచారణ

డోన్ టౌన్ : కార్మికశాఖ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు చెల్లించిన వివిధ రకాల పథకాలపై బుధవారం స్థానిక కార్మిక శాఖ కార్యాలయం ఎదుట అధికారులు బహిరంగ విచారణ చేపట్టారు. 2018–19, 2019–20 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండేళ్లలో కార్మికశాఖ భవన నిర్మాణ కార్మికులకు అందజేసిన ప్రసూతి, సహజమరణం ,పెళ్లి కానుక తదితర ఆర్థిక సాయంపై అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారి సీతాలక్ష్మీ ఆధ్వర్యంలో లబ్ధిదారులను విచారించారు. కార్మికశాఖ జారీ చేసిన గుర్తింపు కార్డు కలిగిన కార్మికులకు వివిధ సంక్షేమ పథకాలు అయిన ప్రసూతి ఖర్చులకు రూ.20వేలు, వివాహానికి రూ.10వేలు, మృతి చెందిన వారికి రూ.50వేలు అందించినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో సహాయ కార్మిక అధికారి నీలిమ సంధ్య, ఎస్ఆర్‌పీ కన్నారెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ మేఘనాథ్ తదితరులు పాల్గొన్నారు.



కార్మికులు వివరాలు సేకరిస్తున్న అధికారులు

ఖాతాదారులకు మెరుగైన సేవలు

ప్యాపిలి: ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ద్వారా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని ఆ బ్యాంకు చైర్మన్ రాకేశ్ కషబ్ అన్నారు. పట్టణంలోని ఏపీజీబీ బ్రాంచ్ కార్యాలయాన్ని తహసీల్దార్ కార్యాలయం ఎదుట కొత్త భవనంలోకి మార్చారు. ఈ సందర్భంగా నూతన భవనాన్ని చైర్మన్‌తో పాటు నంద్యాల రీజనల్ మేనేజర్ వెంకటరమణ, బ్రాంచ్ మేనేజర్ వేదవ్యాసన్‌తో కలసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఖాతాదారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏపీజీబీలో డిపాజిట్లపై ఆకర్షణీయమైన వడ్డీ రేట్లు అందుబాటులో ఉన్నాయన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ రాకేశ్ కషబ్

హైదరాబాదుకు వెళ్లి రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేత

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని పెద్దవెంతుర్లకు చెందిన గ్రామ వలంటీర్ రాము బుధవారం హైదరాబాదుకు వెళ్లి ఇంటి స్థలానికి చెందిన రిజిస్ట్రేషన్ పత్రాలను లబ్ధిదారురాలికి అందజేశారు. గ్రామానికి చెందిన నాగలక్ష్మి కిడ్నీ సంబంధిత వ్యాధితో మూడు నెలల నుంచి హైదరాబాదులో బంధువుల ఇంట్లో ఉంటూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రభుత్వం ఆమెకు గతంలో ఇంటి స్థలం మంజూరు చేసింది. ఇటీవలనే ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించడంతో తప్పక బయోమెట్రిక్ తీసుకోవాల్సి ఉంది. నాగలక్ష్మి అనారోగ్య రీత్యా హైదరాబాదు నుంచి స్వగ్రామానికి రాలేని పరిస్థితి. దీంతో వలంటీర్ రాము అక్కడికే వెళ్లి బయోమెట్రిక్ సేకరించి ఇంటికి చెందిన రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశాడు.



నాగలక్ష్మితో బయోమెట్రిక్ తీసుకుంటున్న వలంటీర్ రాము

నేటి నుంచి చౌడేశ్వరి దేవి విగ్రహ, ధ్వజ ప్రతిష్ఠోత్సవాలు

బేతంచెర్ల: పట్టణానికి సమీపాన కొలుములపల్లె రహదారిలో వెలసిన చౌడేశ్వరి మాత ఆలయంలో నూతన విగ్రహ, ధ్వజ స్తంభ ప్రతిష్ట ఉత్సవాలు గురువారం నుంచి శనివారం వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బుధవారం తెలిపారు. 14వతేదీ అమ్మవారికి జలాధివాసం, 15న ఉదయం 10 గంటల నుంచి చండీ హోమం, 10:30 గంటల నుంచి అమ్మవారి గ్రామోత్సవం, సాయంత్రం 4 గంటలకు అమ్మవారికి ధాన్య దివాసం, 16వ తేదీ ఉదయం 8:55 నిమషాలకు విగ్రహ,ధ్వజస్తంభ ప్రతిష్ట ఉంటుందన్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

అవుకు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యాన రైతులకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ మల్ రెడ్డి సూచించారు. బుధవారం మండల కేంద్రం అవుకులోని ఎన్ఆర్ ఈజీఎస్ కార్యాలయంలో సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడారు. ఐదు ఎకరాలలోపు భూమి ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. జామ, చీని తదితర పంటలకు సంబంధించిన మొక్కలు నాటేందుకు తీసే గుంతల ఖర్చు, వాటిని పెంచటానికి వచ్చే ఖర్చు ప్రభుత్వమే అందిస్తుందని తెలిపారు. మూడు సంవత్సరాల వరకు రూ.2.60లక్షలు ప్రభుత్వం అందిస్తుందన్నారు.

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

కొలిమిగుండ్ల: పది పబ్లిక్ పరీక్షలు ఈనెల 18వ తేదీ నుంచి జరుగనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ అబ్దుల్ కలాం తెలిపారు. కొలిమిగుండ్ల ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్, అంకిరెడ్డిపల్లె ఉన్నత పాఠశాలతో పాటు ఈసారి కొత్తగా తిమ్మనాయినపేట ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మండలంలో 11 ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాలల నుంచి నాలుగు సెంటర్లలో 484 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు. కొలిమిగుండ్ల పరీక్షా కేంద్రానికి చీఫ్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లుగా ప్రసాద్, నాగేశ్వరరెడ్డి, మోడల్ స్కూల్‌కు సుబ్బలక్ష్మీ, చిన్న బాలయ్య, అంకిరెడ్డిపల్లెకు వెంకటేశ్వర రెడ్డి, ఫిదా హుసేన్, తిమ్మనాయినపేట సెంటర్‌కు చంద్రశేఖర్‌రావు, రమణయ్యను ఉన్నతాధికారులు నియమించారన్నారు. నాలుగు సెంటర్లకు 41 మంది ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ తెలిపారు.

మద్దిలేటిస్వామి ఆలయంలో చలువ పందిర్లు ఏర్పాటు

బేతంచెర్ల: మండల పరిధిలోని వైష్ణవ పుణ్య క్షేత్రమైన శ్రీ మద్దిలేటి నరసింహస్వామి ఆలయంలో వేసవిని దృష్టిలో ఉంచుకొని భక్తుల సౌకర్యార్థం ఆవరణలో ఆలయ అధికారులు చలువ పందిర్లు ఏర్పాటు చేశారు. దీంతో భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని ఈఓ రామాంజనేయులు, చైర్మన్ రామచంద్రుడు తెలిపారు.

వైద్యులపై చర్యలు తీసుకోవాలి

బేతంచెర్ల: పట్టణంలోని ప్రభుత్వ వైద్య శాలలో చిన్నారుల మృతికి కారణం అవుతున్న వైద్యులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్, సహాయ కార్యదర్శులు తిరుమలేష్, దస్తగిరి అన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. వైద్య శాలలో జరుగుతున్న చిన్నారుల మరణాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు.



కొలిమిగుండ్ల జిగేల్!

ప్రధాన రహదారిలో సెంట్రల్ లైటింగ్ కాంతులు

కొలిమిగుండ్ల: మండల కేంద్రం కొలిమిగుండ్ల ప్రధాన రహదారిలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. దీంతో ప్రధాన రహదారి విద్యుత్ కాంతులతో జిగేల్ మంటున్నాయి. విద్యుత్ స్తంభాలకు రోప్‌లైట్లను బిగించడంతో నూతన శోభ సంతరించుకుంది. అస్తవ్యస్థంగా ఉన్న ప్రధాన రహదారిని గతంలో పట్టించుకునేవారే లేరు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాగానే ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి చొరవతో ప్రభుత్వం ద్వారా రూ.కోటి మంజూరు చేయించారు. శరవేగంగా విశాలమైన సీసీ రోడ్డు నిర్మించారు. దీంతో స్థానికులు, వాహన చోదకుల కష్టాలు తీరాయి. రామ్‌కో సిమెంట్ సీఎస్ఆర్ నిధులతో ప్రధాన రహదారిపై రోడ్డు డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయిచడంతో కొత్త కళ సంతరించుకుంది. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డికి మండల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ

బనగానపల్లె రూరల్ : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదుట పోర్‌లైన్స్ రోడ్డుపై ఏర్పాటు చేసిన వాల్మీకి మహర్షి విగ్రహాన్ని బుధవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆవిష్కరించారు. వాల్మీకులు ఐకమత్యంగా మెలగాలని, పిల్లలను బాగా చదివించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ అవుకు మండల కన్వీనర్ కాటసానితిరుపాల్‌రెడ్డి, విగ్రహదాత గుమ్మనూరు నాగ భూపతి, నాయకులు కట్టుబడి వెంకటేశ్వర్లు, గౌండసుబ్బయ్య, గోపి, వెంకటరమణ, రమణయ్య, జయన్న, తలారి మాధవ, నవీణ్, కునుకుంట్ల పురుషోత్తంనాయుడు, వెంకటేశ్వర్లు,మండ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

రోడ్లను ఆక్రమిస్తే కఠిన చర్యలు

డోన్ : కాలనీల్లో కొందరు గృహాల యాజమాన్యాలు రోడ్లను ఆక్రమిస్తున్నారని, వారి కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ జయరాం హెచ్చరించారు. 2, 3 సచివాలయాల పరిధిలోని 2వ వార్డులో బుధవారం కౌన్సిలర్లు వెంకటేశ్వరమ్మ, శివలక్ష్మిల ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లను ఆక్రమించడం మూలంగా అనేక సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. డ్రైనేజీ, మంచినీటి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కమిషనర్ వెంట డీఈ రసూల్, ఏఈ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



రెండవ వార్డులో పర్యటిస్తున్న కమిషనర్

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కుర్చీలు విరాళం

డోన్ టౌన్ : జీవీఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కొండ హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు యాభై ప్లాస్టిక్ కుర్చీలను బుధవారం విరాళంగా అందజేశారు. కళాశాలలోని సెమినార్ హాల్‌లో కుర్చీల కొతరను గుర్తించిన సంస్థ వ్యవస్థాపకుడు కొండ లోకేష్‌రావు, సభ్యులు కొండ ప్రతాప్‌కుమార్ ప్రిన్స్‌పాల్ భారతిని కలిసి అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులను కళాశాల బృందం సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశార



ప్రిన్స్‌పాల్ భారతికి కుర్చీలు అందజేస్తున్న దృశ్యం

బాల్య వివాహాలు నేరం

డోన్ రూరల్ : బాల్య వివాహాలు నేరమని హెచ్‌ఎం సురేష్‌బెనర్జీ తెలిపారు. మండల పరిధిలోని కొచ్చెర్వు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం అంగన్‌వాడీ కార్యకర్త చంద్రకళ ఆధ్వర్యంలో బేటి బచావో–బేటిపడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే పోలీసులు, ఐసీడీఎస్ సిబ్బందికి ఫిర్యాదు చేయాలని తెలిపారు.